www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 22, మార్చి 2025

పేజీలు: 04



# వనపర్తిపై మేఘారెడ్డి పైచేయి..



- సీఎం సభతో తేటతెల్లమైన వైనం
- గ్రూపులుగా దూరంగా ఉన్నవారు ఒక్కొక్కరుగా ఎమ్మెల్యే చెంతకు
- స్థానిక సంస్థల ఎన్నికల నాటికి అందరూ మేఘారెడ్డి వద్దకు వచ్చే ఛాన్స్?

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)- జి.శ్రీనివాస యాదవ్, జగత్‌పల్లి:

వనపర్తిలో కాంగ్రెస్ గ్రూపు రాజకీయ ఆధిపత్యాలు కనుమరుగు కానున్నాయి. నియోజకవర్గంపై ఎమ్మెల్యే మేఘారెడ్డి పై చేయి సాధిస్తున్నారు. వనపర్తిలో కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే మేఘారెడ్డి రెండు వర్గాలుగా, కాంగ్రెస్ గ్రూపులుగా విడిపోయింది. ఈ క్రమంలో ఏ వర్గానికి ఆ వర్గమే మాదే పై చేయి అంటూ ప్రచారం చేసుకుంటూ వచ్చాయి. ఈనెల 2న వనపర్తిలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ, అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం మొదలుకొని మంత్రుల వరకు ఎమ్మెల్యే మేఘారెడ్డే మిగతా 2లో..

# ఘోర ప్రమాదం

- తెలిసిన వెంటనే ఆస్పత్రికి చేరుకున్న ఝాన్సీరెడ్డి
- బాధితులకు పరామర్శ.. ప్రతి ఒక్కరిని ఆదుకుంటానని హామీ
- మెరుగైన వైద్యం అందించాలి
- వైద్యాధికారులకు ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి ఆదేశం

వివరాలు 04లో..







# సమాజ మార్పునకు యువతే మార్గదర్శం

- రానున్న రోజుల్లో మంచి అవకాశాలు కల్పిస్తాం..
- యువజన కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేసిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 21:

పాలకుర్తి నియోజవర్గంలోని పాలకుర్తి తొర్రూరు దేవరుప్పల రాయపర్తి కొడకండ్ల పెదవంగర మండలాలలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి హాజరై యువజన నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఝాన్సిరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో మార్పు రావాలంటే ముందుగా యువత బలోపేతం కావాలి. యువజన నేతలు తాము ఉన్న గ్రామాల్లో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి పార్టీ వేదికగా పోరాడాలి. యువతే ఈ దేశ భవిష్యత్తు. మిగతా 2లో..














# సమాజ మార్పునకు యువతే మార్గదర్శం



(మొదటిపేజీ తరువాయి..)

అందుకే మీరు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలి అని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం నిరంతర చైతన్యం అవసరం. ప్రజల మధ్య పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లి, పేద ప్రజలకు మద్దతుగా నిలవాలి. యువజన నాయకులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి. సోషల్ మీడియా వేదికగా పార్టీకి మద్దతు కల్పించేలా ప్రాసక్తికమైన ప్రచారం చేయాలి.. అని ఝాన్సీ రెడ్డి అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, పాలకుర్తి నియోజవర్గంలోని అన్ని మండలాలలోని పలు గ్రామాలకు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యువజన నాయకులు తమ గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను, ప్రజల ఎదుర్కొంటున్న కష్టాలను ఈ సందర్భంగా వివరించారు. పార్టీ కార్యకలాపాల్లో తమ పాత్రను మరింత బలోపేతం చేస్తామని యువత హామీ ఇచ్చారు. సమావేశం ముగింపులో, ఇంచార్జ్ ఝాన్సీ అందరితో కలిసి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించారు.











# వనపర్తిపై ఎమ్మెల్యే మేఘారెడ్డి పైచేయి

(మొదటిపేజీ తరువాయి..)

కార్యక్రమాల షెడ్యూల్ లను రూపొందించారు. దీనికి తోడు వనపర్తి అభివృద్ధికి మేఘారెడ్డి పాటు పడుతున్నారనే సందేశాన్ని ప్రత్యక్షంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు బాహాటంగా సంకేతాలు ఇచ్చారు. దీంతో వనపర్తి లో రాజకీయ ఆధిపత్య పోరు ఇక ఉండదని ప్రజల చేత ఎన్నుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డికే తొలి అధిక ప్రాధాన్యత ఉంటుందని తేటతెల్లమైంది. దీంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి నియోజకవర్గంపై పూర్తిస్థాయిలో పట్టు బిగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో వ్యూహాలకు పదును పెడుతున్నారు. పాత, కొత్త అనే తేడా లేకుండా పార్టీ అభ్యున్నతికి పాటుపడే వారికి ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే ఇంకా అక్కడక్కడ గ్రూపులుగా ఉన్న నాయకులు, కార్యకర్తలు మేఘారెడ్డికి చేరువయ్యేందుకు రాయబారాలు నడుపుతున్నట్టు తెలుస్తోంది. మేఘారెడ్డికి మద్దతుగా నిలవకుంటే స్థానిక సంస్థల్లో టికెట్ ఆశించే క్రమంలో నిరాశ మిగిలే అవకాశం ఉందని మరో వర్గంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు ఇప్పటికే బాహటంగా చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అన్నింటిని పరిశీలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి క్షేత్రస్థాయి నుండి కాంగ్రెస్ నాయకత్వం మేఘా రెడ్డి నేతృత్వంలో ముందుకు సాగే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి తోడు మరో వర్గంగా ఉన్న కొందరు నాయకులు, కార్యకర్తలు రాజకీయాల్లో ఎప్పుడూ ఏదైనా జరగవచ్చుని స్థానిక సంస్థల్లో తమ వర్గ నాయకుడికి రాజకీయ పరిస్థితులు అనుకూలించే అవకాశాలు ఉన్నాయని చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా వనపర్తి లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మాత్రం మేఘారెడ్డిదే పై చేయి అన్నట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి తోడు ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డి సైతం ప్రజలకు చేరువయ్యేందుకు మెడికల్ క్యాంపు నిర్వహణలో ప్రజాక్షేత్రంలోకి అడుగులేస్తుండడంతో మున్ముందు వనపర్తి కాంగ్రెస్ రాజకీయాల్లో ఏమి జరుగుతుందోనని ఇప్పుడిప్పుడే చర్చ జోరందుకుంది.



# డిఎస్ఓ అవినీతిపై విచారణ జరపాలి

## -బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

సివిల్ సప్లయ్ శాఖలో ధాన్యం పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్న అవినీతి అధికారి కాశీ విశ్వనాథ్ ను ఇంకా ఎన్ని రోజులు అందలం ఎక్కిస్తారని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశీ విశ్వనాథ్ వనపర్తి డీఎస్ఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, జిల్లాలో దాదాపు 40 మిల్లులకు అర్హత ఉన్నా.. తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం కేటాయించారన్నారు.

సస్పెండైన పాత డీఎం ఇర్ఫాన్ మరియు డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ తోడు దొంగల్లా దోపిడీ చేసి ఫిజికల్ వెరిఫికేషన్ పేరుతో వసూళ్లకు పాల్పడి...ఆపై వాటాలేసుకున్నారని మండిపడ్డారు.

విద్యుత్ కనెక్షన్ లేని మిల్లులకు ధాన్యం కేటాయింపులు ఏ ప్రాతిపదికన కేటాయించారో చెప్పాలని, కెపాసిటీకి మించి డబ్బులు ఇచ్చిన వారికి సన్నధాన్యం, ఇవ్వని వారికి దొడ్డు ధాన్యం కేటాయింపులు చేశారన్నారు.



సస్పెండ్ వరకు వెళ్లిన డిఎస్ఓ.. ఎంత ముడుపులు ఇస్తే ఇక్కడ కొనసాగించేందుకు ఉన్నతాధికారులు ఒప్పుకున్నారని ప్రశ్నించారు.

అవినీతి అక్రమాల నేపథ్యంలో ఒకరిని సస్పెండ్ చేసినా.. ఇంకొకరిని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు.

డీ ఫాల్టర్ల మీద కేసులు నమోదు చేశామని చెబుతున్న అధికారులు ధాన్యం రికవరీపై దృష్టి ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు.

ఈ విధానం వల్ల సివిల్ సప్లయ్ అధికారి రైస్ మిల్లర్లకే అధిక లాభం చేస్తున్నారని, అర్హత ఉన్న 40 మిల్లులకు కాకుండా.. అసంపూర్తి మిల్లులకు, పక్కా జిల్లా మిల్లులకు సీఎం ఆర్ కేటాయింపులు చేసినట్లు రుజువైనా చర్యలు తీసుకోకుండా అతడిని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు.

ఈ విషయంపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, పట్టణ అధ్యక్షులు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు ఆంజన్న యాదవ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, శేఖర్ గౌడ్, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# పదో తరగతి పరీక్షలకు పటిష్ట భద్రత

## -పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

శుక్రవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. వనపర్తి పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాలకు బయటి నుంచి చీటీలు వేయకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిధిలో బిఎన్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. 36 పరీక్ష కేంద్రాలలో 6, 853 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు విధ్యాశాఖ అధికారులు మనకు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు పేపర్ వచ్చేటప్పుడు తిరిగి తీసుకుని వెళ్లేటప్పుడు తప్పకుండా పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ కృష్ణ, పట్టణ ఎస్సై హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కలెక్టర్ జన్మదిన వేడుకలు

## -శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, జర్నలిస్టులు, రాజకీయ నేతలు.



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు జర్నలిస్టులు, రాజకీయ నేతలు కలెక్టర్ కార్యాల యానికి చేరుకొని తన ఛాంబర్ లో పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్యాధి కారి శ్రీనివాసులు వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ లు బ్రహ్మం చారి, మధుసూదన్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నేత యాపర్ల రామ్‌రెడ్డి, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బీజేపీ జాతీయ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు నడ్డాని మర్యాదపూర్వకంగా కలిసిన అంజిరెడ్డి

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) మార్చి 21

నూతనంగా MLC గా ఎన్నికైన అంజిరెడ్డి డిల్లి లో కేంద్ర మంత్రి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కిషన్ రెడ్డి , రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్, తో కలిసి బీజేపీ జాతీయ అధ్యక్షులు కేంద్ర వైద్యా ఆరోగ్య మంత్రివర్యులు శ్రీ %జీూ%



నడ్డా స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా %జీూ% నడ్డా %మీూజ% అంజిరెడ్డి ని అభినందించడం జరిగింది.పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిందిగా సూచించారు. %మీూజ% అంజిరెడ్డి సతీమణి గోదావరి, %వీూ%లు శ్రీమతి శ్రీ %ణఖ% అరుణ , కొండా విశ్వేశ్వర్ రెడ్డి , గొడం నగేష్ , %మీూజ% మల్కా కొమురయ్య ,%జుశ మీూజ% రాంచందర్ రావు వున్నారు...

# ఏటీఎం ల దగ్గర మోసగాడున్నాడు జాగ్రత్త

## -వనపర్తి సిసిఎస్ పోలీసుల హెచ్చరిక

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ఏటీఎంల దగ్గర మోసగాడున్నాడని వనపర్తి సిసిఎస్ పోలీసులు హెచ్చరించారు. ఏటీఎం లో డబ్బులు డ్రా చేయరాని వారికి డ్రా చేసి ఇస్తానని నమ్మించి వారి దగ్గర కార్డు తీసుకొని పిన్ నెంబర్ తెలుసుకున్న తర్వాత కార్డును మార్చి డబ్బులు రావడం లేదంటూ వారిని మరిపిస్తూ మోసానికి పాల్పడుతున్న మోసగాడిపట్ల ప్రజలు



జాగ్రత్తగా ఉండాలని సిసిఎస్ పోలీసులు హెచ్చరించారు. వారం రోజుల క్రితం వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌక్ ఏరియాలో గల ఎస్బిఐ ఏటీఎం దగ్గర సదరు మోసగాడు మాట వేసి ఓ వ్యక్తి దగ్గర కార్డు తీసుకుని ఒక లక్ష 15000 డ్రా చేసుకున్నాడని తెలిపారు. సదరు వ్యక్తిని పట్టించిన వారికి పోలీసు శాఖ తగిన పారితోషకం ఇస్తుందన్నారు.

# గర్భ నిర్ధారణను ప్రభుత్వ యాప్ లో అప్లోడ్ చేయండి

## -ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్స్, ల్యాబ్ టెక్నీషియన్లకు అవగాహన

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లలో గర్భనిర్ధారణ పరీక్షలు చేస్తే వారి వివరాల ను వైద్య ఆరోగ్యశాఖకు చెందిన ప్రత్యేక యాప్ లో అప్లోడ్ చేయాలని జిల్లా మాస్ మీడియా అధికారులు తెలిపారు. శుక్రవారం ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్స్ నిర్వాహకులు, ల్యాబ్ ను టెక్నీషియన్లకు అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జోషి, డాక్టర్ మంజుల మరికొందరు సిబ్బంది వారికి అవగాహన సమావేశం ఏర్పాటు చేసి పలు విషయాలను వివరించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు ల్యాబ్ టెక్నీషియన్లకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. డయాగ్నస్టిక్ సెంటర్లలో చాలామంది గర్భిణీలు గర్భనిర్ధారణ పరీక్షలు చేయించుకుని ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా కొందరు గర్భవిచ్చిత్తి చేసుకుంటున్నారని తెలిపారు. గర్భ నిర్ధారణ పరీక్షలు చేసిన వారి వివరాలు నమోదు చేసుకుని జిల్లా మాస్ మీడియా శాఖకు ప్రతిరోజు నివేదికలు పంపాలని కోరారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నరసింగరావు, యశోద, ల్యాబ్ టెక్నీషియన్స్ మిస్బాహుద్దిన్, శ్రీకర్ రెడ్డి, తిలక్, శ్యామ్ పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

## తెలిసిన వెంటనే హాస్పిటల్‌కు చేరుకున్న ఝాన్సీరెడ్డి







**ప్రతి ఒక్కరిని ఆదుకుంటా : ఝాన్సీ రెడ్డి**

**మెరుగైన చికిత్స అందించాలి అధికరులను ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**నేటి ఫోకస్ న్యూస్ మార్చి 21 తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం నాగారం గ్రామ శివారులో శుక్రవారం తెల్లవారుజామున కూలిపనులకై వెళుతున్న మిర్చి కూలీల వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో భారీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తొర్రూరు మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన గూడెల్లి అరుణ అనే మహిళ దుర్మరణం చెందగా మరో 17 మంది కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి కూలీలంతా చెర్లపాలెం మరియు పత్తేపురం గ్రామాలకు చెందినవారు వెంటనే వారిని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు ఈ ఘటన విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి హుటాహుటిన మహబూబాబాద్ జిల్లా ఏరియా హాస్పిటల్ కు చేరుకొని చికిత్స పొందుతున్న శత గాత్రులను పరిమర్శించి దక్షిణ ఆర్థిక సాయం అందించారు గతంలో చనిపోయిన మహిళకు నివాళులర్పించారు ఆ తర్వాత బాధితుల పరిస్థితులపై డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వారిని కోరారు

**మెరుగైన చికిత్స అందించాలి అధికరులను ఆదేశించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**







అసెంబ్లీ సమావేశాల్లో బిజీగా ఉన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ప్రమాద విషయం తెలిసిన వెంటనే వారు కూడా మహబూబాద్ జిల్లా వైద్యులతో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అవసరమైతే హైదరాబాద్కు తరలించి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు